# Awareness Programme on

# "Dengue and Preventive Medicine distribution"

Organized by

## Department of Commerce & Management

28th October, 2015





Speech by Sri. Prathipati Pulla Rao, Honourable Minister for Agriculture, AP



Dr. Kishore Kumar speaking on the occasion



Students at the Programme




Vote of thanks by
Sri V. Seshagiri rao, Lecturer in Commerce

# PAPER CLIPPINGS

Neu ... in stroke.
lifes ... healthy
that ... ng age. He said
disc ... fe will be
1 ... ld from 11 am

THE TIMES OF INDIA, VIJAYAWADA
THURSDAY, OCTOBER 29, 2015

## Homeopathy medicines donated

Kakaraparti Bhavanarayana (KBN) College College organised a one-day seminar on seasonal diseases. In the seminar organised by the college's NSS wing and commerce department, agriculture minister Prathipati Pulla Rao participated and said that more awareness on seasonal diseases should be imparted in public. Later, free homeopathy medicines were distributed to the students.

ఆంధ్రజ్యోతి
విజయవాడ, గురువారం
29 అక్టోబరు 2015



విద్యార్థినికి హోమియో మందులు ఇస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

## సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

### మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిట్టినగర్: సీజనల్ వ్యాదులపై అవగాహన పెంచుకోవడం వలన వాటికి దూరంగా ఉండవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల సెమినార్ హాలులో డెంగీ, సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు, వ్యాధులు రాకుండా వాడే హోమియో మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ జ్వరంపై ప్రజల్లో అనేక అపోహలు, భయాందోళనలు ఉన్నాయన్నారు. వాటిని నిపుణుల ద్వారా విద్యార్థులకు తెలియజేయడంతోపాటు, అవగాహన కార్యక్రమం, మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కేబీఎన్ కళాశాల విద్యారంగంతోపాటుగా సామాజిక సేవల్లోనూ చురుకైన పాత్ర పోషించిడం హర్షణీయమన్నారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పి.మాధవి మాట్లాడుతూ డెంగీ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష కార్యదర్శులు యు.సాంబశివరావు, ఎస్.రజత్ కుమార్, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ డాక్టర్ నూకరాజు, డాక్టర్ శోభ, కళాశాల ప్రిన్సిపాల్ వ.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సాక్షి
అమరావతి | గురువారం |
అక్టోబర్ | 29 | 2015
స్థానికం 15

## అవగాహనతోనే వ్యాధులకు చెక్

- రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- కేబీన్ కళాశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు ప్రారంభం



సదస్సు ప్రారంభిస్తున్న మంత్రి పుల్లారావు

విజయవాడ(వన్‌టౌన్) : ఆయా కాలాల్లో వచ్చే వ్యాధులపై అవగాహనతో వాటికి దూరంగా ఉండవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డెంగీ, సీజనల్ వ్యాధులపై అవగాహనా సదస్సు, హోమియో మందుల పంపిణీ కార్యక్రమం బుధవారం కళాశాల సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ కాలం మారే సమయంలో ఆయా వాతావరణ పరిస్థితుల కారణంగా వ్యాధులు రావడం సహజంగా జరుగుతుందన్నారు. డెంగీ జ్వరంపై ప్రజల్లో అనేక అపోహలు, భయాందోళనలు ఉన్నాయన్నారు. ఆయా అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నిపుణుల ద్వారా సమాచారాన్ని తెలియజేయడానికి ఇటువంటి అవగాహనా సదస్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. వ్యాధులు రాకుండా హోమియో మందును పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సుమారు 50 సంవత్సరాల చరిత్ర కలిగిన కేబీఎన్ కళాశాల విద్యారంగంతో పాటుగా సామాజిక సేవల్లోనూ చురుకైన పాత్ర పోషించడం హర్షణీయమని కొనియాడారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.మాధవి మాట్లాడుతూ సాధారణంగా డెంగీ జ్వరం వచ్చిన వారిలో 80 శాతం మందికి ఎలాంటి ప్రత్యేక చికిత్స అవసరం లేకుండానే తగ్గిపోతుందన్నారు. కేవలం 20 శాతం మందిలో మాత్రమే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, ఎస్. రజిత్‌కుమార్, నగరపాలకసంస్థ ప్రజారోగ్య విభాగ అధికారులు డాక్టర్ శోభ, డాక్టర్ నూకరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, కళాశాల వైద్య నిపుణుడు డాక్టర్ సీహెచ్ కిషోర్ పాల్గొన్నారు.

eenadu

గురువారం 29 అక్టోబరు 2015

# అవగాహనతోనే వ్యాధులు దూరం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన పెంచుకోవడం ద్వారా వాటికి దూరంగా ఉండవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, కామర్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో డెంగ్యూ సీజనల్ వ్యాధులపై అవగాహనా సదస్సు బుధవారం నిర్వహించారు. వ్యాధులు రాకుండా వాడే హోమియో మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మాధవి మాట్లాడుతూ ఏ సమస్యకైనా దానిపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమన్నారు. ఈడిస్ ఈజిప్టై ధోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. ఈ దోమ పగటిపూటే కుడుతుందన్నారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారిలో 80 శాతం మందికి ఎలాంటి ప్రత్యేక చికిత్స లేకుండానే నయం అవుతోందన్నారు. అనంతరం కార్పొరేషన్ ఆరోగ్య విభాగం అధికారులు ఏర్పాటు చేసిన లార్వా పెరుగుదల, తర్వాత దోమ ఎలా ఉత్పత్తి అవుతుంది వంటి నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష కార్యదర్శులు సాంబశివరావు, రజిత్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు డాక్టర్ శోభ, డాక్టర్ నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి హోమియో మందు వేస్తున్న మంత్రి

8 గురువారం 29 అక్టోబరు 2015 విశాలాంధ్ర-కృష్ణాజిల్లా

# సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సీజనల్ వచ్చే వ్యాధులపై అవగాహన పెంచుకోవడం ద్వారా వాటికి దూరంగా ఉండవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డెంగీ, సీజనల్ వ్యాధులపై అవగహన సదస్సు, వ్యాధులు రాకుండా వాడే హోమియో మందుల పంపిణీ కార్యక్రమం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ కాలం మారే సమయంలో ఆయా వాతారణ పరిస్థితుల కారణంగా వ్యాధులు రావడం సహజమన్నారు. వాటిపై అవగహన పెంచుకోవడం ద్వారా సరైన జాగ్రత్తలు తీసుకుని వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా డెంగీ జ్వరంపై ప్రజల్లో అనేక అపోహలు, భయాందోళనలు ఉన్నాయన్నారు. వాటిని నిపుణుల ద్వారా సమాచారాన్ని తెలియజేయడంతో పాటుగా సరైన జాగ్రత్తలు పాటించడానికి అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. 50 సంవత్సరాల చరిత్ర కలిగిన కేబీఎన్ కళాశాల విద్యారంగంతో పాటుగా సామాజిక సేవల్లోనూ చురుకైనా పాత్ర పోషించడం హర్షణీయమని .కొనియడారు. సిద్ధార్థ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఏ సమస్యకైనా దానిపై అవగహన కలిగి ఉండటం ద్వారా చాలా ముఖ్యమన్నారు. ప్రధానంగా డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగహన పెంచుకోవాలన్నారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, రజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలతో పాటుగా వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. తమ కళాశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రధానంగా ఏటా ఈ సమయంలో సీజనల్ వ్యాధులపై అవగహన కల్పించడంతో పాటుగా హోమియో మందులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక ప్రజారోగ్య అధికారులు డాక్టర్లు శోభ, నూకరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి, వైస్‌ప్రిన్సిపాల్ వి.నారాయణరావు, కళాశాల వైద్య నిపుణులు డాక్టర్ సీహెచ్ కిషోర్ ప్రసంగించారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ప్రతిపాటి పుల్లారావు